Eenadu  Dt 05/01/14.







మాట్లాడుతున్న ఎన్‌వీఎస్‌రెడ్డి

మెట్రోరైలు ప్రయాణ మార్గ నమూనాను పరిశీలిస్తున్న సందర్శకులు

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా మెట్రో

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో చూడండి.

ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి

ఆబిడ్స్: రాబోయే యాభై ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రూపొందించినట్లు ప్రాజెక్టు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి అన్నారు. ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన మెట్రో రైలు స్టాల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. మెట్రో రైలు బోగీని ఈ స్టాల్‌లో ప్రదర్శనకు పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్రో రైలు కోచ్‌లలో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది ఉగాదిలోపు తొలిదశ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్‌కే జోషి, ఎల్ అండ్ టీ మెట్రో రైలు ఎండీ గాడ్గిల్ మాట్లాడుతూ రైళ్లలో సీసీ టీవీలు, ప్లాట్ ఫామ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉర్దూ అకాడమీ స్టాల్‌ను శనివారం రాత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అహ్మదుల్లా ప్రారంభించారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, జీఎం విలాయత్ హుస్సేన్ రజ్వీ, ఎండీ మహ్మద్ హాషిం షరీఫ్, డైరెక్టరు షకూర్ పాల్గొన్నారు. శనివారం అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు సందర్శకుల తాకిడి పెరిగింది. రాత్రి తొమ్మిది గంటల వరకు సుమారు పది వేల సందర్శకులు ఎగ్జిబిషన్‌ను తిలకించినట్లు సొసైటీ వర్గాలు తెలిపాయి. ఉప ముఖ్య మంత్రి రాజనర్సింహ ఎగ్జిబిషన్‌లోని మినీ ట్రైన్‌లో ప్రయాణించి ఆకట్టుకున్నారు.



నుమాయిష్‌లో చిన్నారుల సందడి